ఒక రైతు ఐదుగురు కొడుకులు

ఒక గ్రామంలో ఒక రైతు తన ఐదుగురు కొడుకులతో నివసిస్తుండేవాడు. వారు చాలా బలవంతులు మరియు కష్టపడేవాడు.కానీ వారు ఎప్పుడు కొట్లాడుకునేవారు.కొన్ని సార్లు వారు కొట్టుకునేవారు కూడా.ఆ రైతు ఎలాగైనా తన కొడుకులను మార్చాలి అని అనుకున్నాడు.

రైతు తన కొడుకులు శాంతంగా ఉండాలని కోరుకున్నాడు.వారికి ఎంత నచ్చచెప్పిన, తిట్టిన వారు మారరు అని తెలుసుకున్నాడు. ఆ రైతు ఎప్పుడు తన కొడుకులను కలిసిమెలిసి ఉండాలని ఆలోచించేవాడు.

ఒక రోజు ఆ రైతుకు ఒక ఉపాయం తట్టింది.అతను తన ఐదుగురు కొడుకులను పిలుచుకున్నాడు.వారికి ఒక కట్టెల మోపును చూపించి 'మీలో ఎవరైనా ఈ కట్టెల మోపులోని కట్టెలను వేరు చేయకుండా అలానే విరగ గొట్టాలని'అన్నాడు.

ఐదుగురు కొడుకులు వేరువేరుగా ఎంత ప్రయత్నం చేసినా లాభం లేదు.వారు తమ బలాన్ని, నేర్పుని వాడినా సాధ్యం కాలేదు.అప్పుడు ఆ రైతు ఆ కట్టెలను వేరు చేసి ఒక్కొక్కటిగా వారికి ఇస్తే ఎంతో సులభంగా ఆ కట్టెలను విరిచి వేశారు.

అప్పుడు ఆ రైతు, "ఒక కట్టెను విరిచివేయుట ఎంతో సులభం, కానీ అదే కట్టెలను అన్నీటిని మోపుగా చేసినపుడు బలంగా మారాయి.ఇదే విధంగా మీరు కూడా అందరూ కలిసి ఉంటే ఎంతో బలంగా ఉంటారు. ఎవరికి వారే ఉంటే మీకే నష్టం" అని అన్నాడు.అప్పటి నుండి ఆ ఐదుగురు కొడుకులు కలిసిమెలిసి జీవించసాగారు.

కథలోని నీతి:- ఐకమత్యమే మహాబలం

www.msbadi.com

LIVEWORKSHEETS